

2లో

**పత్తి కొనుగోలు కేంద్రము ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ**

RK అగ్నిన్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 31 మంగళవారం సంపుటి : 27 సంచిక : 240

# ఘనంగా ఎమ్మెల్యే కె.పి పుట్టినరోజు వేడుకలు

## - నియోజకవర్గ నలుమూలల నుండి తరలి వచ్చిన అభిమానులు







అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ నాగారు&/న రెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం అటహాసంగా నిర్వహించారు. ఉదయం నుండే అభిమానులు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చి తమ అభిమాన నాయకుడికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు ఆదివారం అర్ధరాత్రి ఎమ్మెల్యే స్వగృహంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఉదయం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవస్థాన కమిటీ నేతృత్వంలో అర్చకులు వేదాశిస్సులు అందజేశారు. అలాగే శ్రీ మార్కండేయ స్వామి దేవస్థానం పాలకమండలి నేతృత్వంలో అర్చకులు వేద ఆశీస్సులు అందజేశారు. మార్కాపురంబ్రాహ్మణ సంఘ ప్రతినిధులు ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో జరిగిన జన్మదిన వేడుకల్లో వందలాదిగా అభిమానులు తరలివచ్చారు. ఎమ్మెల్యే కు అభిమానులు శాలువాలతో, పూలమాలతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ గొలమారు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు, మార్కండేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ వాలిచర్ల కేశవరావు, ఎంఎస్ఎంఈ స్టేట్ డైరెక్టర్ మేడ బదరీనాథ్, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ బొగ్గరపు శేషయ్య, రాష్ట్ర కార్యదర్శి షంషీర్ ఆలీబేగ్, ఎఎంసి వైస్ చైర్మన్ మొగుళ్ళూరి మల్లికార్జున, నాయకులు బుశ్శెట్టి నాగేశ్వరరావు, ఉత్తం, మార్కాపురం బ్రాహ్మణ సంఘం నాయకులు హరిహరరావు, అనఘ సుబ్బారావు, బొడిచర్ల అర్జున్ రావు,తాళ్లపల్లి ప్రసాద్, మార్కాపురం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మోహన్ రెడ్డి,రామకృష్ణ, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నిఖార్సుగా పనిచేస్తాం

### - ప్రతిజ్ఞ చేసిన పోలీసులు



అగ్ని న్యూస్, ఒంగోలు: విధి నిర్వహణలో నిజాయితీగా, నిఖార్సుగా పనిచేస్తామని పోలీసులు ప్రతిజ్ఞ చేశారు.జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాల మేరకు అడిషనల్ 2లో

## జడ్పిటిసి చలమారెడ్డి కి మాతృ వియోగం

### - నివాళులు అర్పించిన మంత్రి తనయుడు



2లో

## పత్తి కొనుగోలు కేంద్రము ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ

అగ్ని న్యూస్, మార్కాపురం: వ్యవసాయ మార్కెట్ కమిటి ఆధ్వర్యములో స్థానిక శాసన సభ్యులు కె. నాగార్జున రెడ్డి చేతుల మీదుగా పత్తి కొనుగోలు కేంద్రమును సోమవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా మార్కాపురం తదితర మండల రైతులుతమ యొక్క పత్తిని మార్కెట్ యార్డ్ చే గుర్తింపబడిన కొనుగోలు కేంద్రములలో అమ్ముకోవలసినదిగా కోరారు. రైతులు తమ పేర్లను రైతు భరోసా కేంద్రము నందు నమోదు చేసుకొని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి తెలియ పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ,మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, ఎంపీపీ పోరెడ్డి అరుణాచెంచిరెడ్డి, ఎయంసీ పాలక మండలి సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు మార్కెట్ కమిటీ కార్యదర్శి, జి.కోటేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నిఖార్సుగా పనిచేస్తాం

ఎస్పీ (క్రైమ్) శ్రీధర్ రావు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు,డీపీవో సిబ్బందితో "నీతి నిజాయితీల ప్రతిజ్ఞ" ను చేయించారు.దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రగతికి పెద్ద అవరోధంగా ఉన్న అవినీతిని నిర్మూలించుటలో నీతి నిజాయితీలను నైతిక ప్రమాణాలతో జీవిస్తూ  అవినీతికి దూరంగా ఉంటామని, నీతినిజాయితీల సంస్కృతిని పెంపొందిస్తామని, పరిపాలనలో పారదర్శకతతో బాధ్యతాయుతముగా కర్తవ్యాన్ని నిర్వహించుటలో నిక్కచ్చిగా వ్యవహరిస్తామని, చేయు ప్రతి కార్యక్రమం చట్టబద్దంగా,మార్గదర్శకంగా ఉండునట్లు నిర్వహిస్తామని, ఎటువంటి అవినీతి, అనైతిక ప్రవర్తనను సహించమని,ఉద్యోగులందరూ నైతిక నియమావలితో ఉండునట్లు, చట్టంలోని నిబంధనలన్నింటిని తెలియచేసి వారి కర్తవ్యాన్ని ధర్మబద్దంగా నిర్వహించునట్లు జాగ్రత్త వహిస్తామని, సమాజంలో అందరి హక్కులను కాపాడుచూ ఉన్నత ప్రమాణాలతో సమాజము ఉండునట్లుగా మాకర్తవ్యాన్ని నిర్వహిస్తామని, అవినీతిని నిర్మూలించుటలో ముందు వరుసలో ఉండి నీతినిజాయితీలతో పారదర్శకముగా ఉత్తమమైన పద్ధతిలో కార్యక్రమాలు చేపడతామని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ ఎఎస్పీ అశోక్ బాబు, డియస్బి డియస్పి బి.మరియాదాసు, డీపీఓ ఏఓ సులోచన, డిసిఆర్బి సిఐ ధర్మేంద్ర బాబు, ఐసిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ఎస్సీ ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ కె.అజయ్ కుమార్,  ఆర్ఐ లు హరిబాబు,శ్రీహరి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పిటిసి చలమారెడ్డి కి మాతృ వియోగం

### - నివాళులు అర్పించిన మంత్రి తనయుడు

అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండల జడ్పిటిసి, వైసిపి మండల సీనియర్ నాయకుడు ఏర్వ చలమ రెడ్డి మాతృమూర్తి ఏర్వ లక్ష్మిదేవి ఆదివారం రాత్రిస్వర్గస్తులైనారు.విషయం తెలుసుకున్న మంత్రి ఆదిమూలపు సురేష్ తనయుడు ఆదిమూలపు విశాల్ సోమవారం మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఏఎంసీ చైర్మన్ మూర్తి రెడ్డి, ఎంపీపీ విజయ భాస్కర్ ,దొంత కిరణ్ గౌడ్, పార్టీ మండల కన్వీనర్ పాలి రెడ్డి కృష్ణారెడ్డి, సర్పంచులు బలుసు పాటి నాగరాజు, ఏరువా వెంకటేశ్వర్ రెడ్డి, పార్టీ మండల నాయకులు వల్లేల ఈశ్వర్ రెడ్డి, చిమట వెంగయ్య, డీలర్ మెట్టు భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్ కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# పేదల ఆరోగ్యమే ముఖ్యమంత్రి లక్ష్యం

- కార్పొరేట్ ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం
- సర్పంచ్ కొర్ర భూలక్ష్మి కిర్రనాయక్



అగ్ని న్యూస్,పెద్దారవీడు: పేద ప్రజలందరికీ ఆరోగ్యం అందించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని సర్పంచ్ కొర్ర భూలక్ష్మి కిర్రనాయక్ అన్నారు.మండలంలోని కలనుతల గ్రామ సచివాలయం వద్దసోమవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ సందర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకే ఇటువంటి మెడికల్ క్యాంపులను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా నెలలో నాలుగు రోజుల పాటు ప్రతి గ్రామానికి డాక్టర్లు వెళ్లే విధంగా ప్రణాళికలు సిద్ధ మవుతున్నాయని,ఇకపై గ్రామాల్లో అనారోగ్యం తోబాధపడేవారు ఉండకూడదని అన్నారు. పేదలకు కార్పొరేట్వైద్యం అందించే విధంగా ముఖ్య మంత్రి ఇప్పటికే పలు చర్యలు తీసుకున్నారని తెలిపారు.గత ప్రభుత్వంలో వెయ్యిరోగాలకు మాత్రమే ఆరోగ్యశ్రీ వర్తించగా, ముఖ్యమంత్రి  వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికారంలోని వచ్చాక 3,250 రకాల రోగాలను ఆరోగ్యశ్రీ కింద చేర్చి పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారని వివరించారు. ప్రజలు ఈ విషయాలు తెలుసుకోవాలని వైద్యశాఖ సిబ్బంది మెరుగైన వైద్యం అందించే క్రమంలో కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ గురించి రోగులకు అవగాహన కల్పించాలని కోరారు. మెడికల్ క్యాంపుల్లో డాక్టర్లు కూడా అవసరమైన రోగులను కార్పొరేట్ ఆస్పత్రులకు సిఫార్సు చేయాలని కోరారు.చివరిగా రోగులకు ఆయనచేతులమీదుగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు,డిప్యూటీతాసిల్దార్ రాజేష్, వైద్యనిపుణులు డాక్టర్ భరత్ వాజ్, రవి, వెంకటేశ్వర్లు,సునీల్ నాయక్, రామారావు, హేమాంజలి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్యశాఖ సిబ్బంది,సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కేపీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన


# తర్లుపాడు నాయకులు



అగ్ని న్యూస్, తర్లుపాడు: మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు తర్లుపాడు మండల నాయకులు భారీ గజమాలతో, బొకేలతో ఎమ్మె ల్యే కేపీ ని ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తర్లుపాడు ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి రామసు బ్బారెడ్డి, మండల కన్వీనర్ మురారి, ఎంపీటీసీ రమేష్ రెడ్డి, సర్పం చులు రామిరెడ్డి, ఆంజనేయ రెడ్డి, పల్లె పోగు వరాలు, సింగిల్ విం డో అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ వెన్న పెద్ద సత్య నారాయణ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిరెడ్డి భా స్కర్ రెడ్డి, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

# ఎంపిపి వాకా



అగ్ని న్యూస్, పొదిలి: మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి జన్మదినం సందర్భంగా అయన నివాసంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పొదిలి మాజీ జడ్పీటీసీ సాయి రాజేశ్వరరావులు దుశ్శాలువాలతో,పూల దండలతో ఎమ్మెల్యే ని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట పొదిలి మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, వైసిపి యువ నాయకుడు గౌస్ మొహిద్దిన్ లు ఉన్నారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మళ్ళీ మీరే శాసనసభ్యులుగా గెలుపొందాలని ఇంకా ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఈ సందర్భంగా వైసీపి నాయకులు ఆకాంక్షించారు.


## వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు




అగ్ని న్యూస్, మార్కాపురం:మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొదిలి మండల పరిషత్ ఆవరణలో ఉన్న భవిత పాఠశాలలో వికలాంగుల సంఘం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పొదిలి నగర పంచాయతీ వైసీపీ అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్ బేగం, వైసిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.చిన్నారి విద్యార్థులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి చేసిన అభివృద్ధి గురించి వైసిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి,పొదిలి నగర పంచాయతీ వైసీపీ అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్ బేగంలు వివరించారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ పులిగర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

# పొదిలి మండల నాయకులు



అగ్ని న్యూస్,పొదిలి: మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి జన్మదిన సందర్భంగా అయన నివాసంలో సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పొదిలి వైసీపీ నాయకులు ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ని కలిసి పూలమాలలతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మళ్ళీ మీరే శాసనసభ్యులుగా గెలుపొందాలని ఇంకా ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్నిన్యూస్ The Power Of Truth



### ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా

# మొక్కలు నాటిన ఎంపీపీ



అగ్ని న్యూస్, తర్లుపాడు: మండల కేంద్రము తర్లుపాడు లో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డి సోమవారం మొక్కలు నాటారు. మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని తర్లుపాడు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మొక్కల నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సూరెడ్డి సుబ్బారెడ్డి,మండల కోఆప్షన్ సభ్యులు అక్బర్అలీ,తర్లుపాడు సర్పంచ్ పల్లెపొగు వరాలు ,ప్రధాన ఉపాధ్యాయులు ముత్తోజుసుధాకర్, హై స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### రేపటి నుంచి 45 రోజుల పాటు

# భవిష్యత్తు కు గ్యారెంటీ

### - టీడీపీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం యర్రగొండపాలెం పట్టణంలోని వైష్ణవి గార్డెన్స్ నందు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నంబర్ 1వ తేదీ నుండి 45 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే నూతనంగా వచ్చిన ఓటరు జాబితాను వెరిఫికేషన్ చేయాలని టిడిపి నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని 5 మండలాల టిడిపి నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి,జడ్డా రవి,గుమ్మ గంగరాజు,కామేపల్లి వెంకటేశ్వర్లు, నారాయణ రెడ్డి,క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# డివిజన్ ను కరువు ప్రాంతం గా ప్రకటించండి

### - సబ్ కలెక్టర్ ను కోరిన వ్యవసాయ కార్మిక సంఘం



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం డివిజన్ ను కరువు ప్రాంతంగా ప్రకటించి సహాయం చేయాలని కోరుతూ సోమవారం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ కి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు నాయకులు గుమ్మ బాలనాగయ్య యాదవ్ మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతం ప్రధానంగా వర్షం పై ఆధారపడి పంటలు పండుతాయని,ఈ సంవత్సరం వర్షం పడలేదు, బోర్ల ద్వారా నీరు సక్రమంగా రావడం లేదని దీనితో రైతులు నష్టపోయారన్నారు. సుమారు వెయ్యి అడుగులు వేసిన నీరు రావడం లేదు అని ,పంటలకి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి , వర్షం లేక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. అలాగే కొన్ని గ్రామాలలో మంచినీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని ,పశువులకి త్రాగడానికి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నాయని అన్నారు. మా ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి ,ఏసు, గంగరాజు, సుబ్బయ్య, వెంకటేశ్వర్లు ,చిన్న వెంకటరామయ్య, సాయి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కెపీ కి

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అధికారులు







అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని సోమవారం పలువురు అధికారులు, ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో డి ఎల్ డి ఓ సాయి కుమార్, మార్కాపురం ఎంపీడీవో తోట చందన, తర్లుపాడు ఎంపీడీవో నరసింహులు, మార్కాపురం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది అబ్దుల్ ఖాదర్, శ్రీనివాస్, రమణారెడ్డి తదితరులు పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎన్జీవో సంఘం నాయకులు శ్రీనివాస్ శాస్త్రీ, రామచంద్రా రెడ్డి,రమేష్ రెడ్డి తదితరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే కెపీ కి

## వేదాశీస్సులు అందచేసిన అర్చకులు





అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం పాలక మండలి చైర్మన్ పెనుగొండ కేశవరావు,ధర్మకర్తలు,ఈఓ గొలమారు శ్రీనివాసరెడ్డి ల నేతృత్వంలో ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు,ఎమ్మెల్యే దంపతులకు వేదాశీస్సులు అందచేశారు.అలాగే శ్రీ మార్కండేయ స్వామి వారి ఆలయం పాలకమండలి చైర్మన్ వాలిచర్ల కేశవరావు, ధర్మకర్తలు, ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి నేతృత్వంలో అర్చకులు ఆంజనేయ శర్మ ఎమ్మెల్యే దంపతులకు వేదాశీస్సులు అందచేశారు.




# నాబార్డ్ అధికారులతో కలిసి అర్ధవీడు

## - రంగాపురం రోడ్డును సందర్శించిన ఎమ్మెల్యే అన్నా










అగ్ని న్యూస్, కంభం: అర్ధవీడు - రంగాపురం గ్రామాల మధ్య ప్రజల సౌకర్యర్థం 60 కిలోమీటర్ల మేర ప్రయాణాన్ని తగ్గించే బి.టీ రోడ్డును నిర్మించడానికి జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు(నాబార్డ్) అధికారులతో కలిసి గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు సోమవారం సందర్శించారు. ముందుగా సందర్శనకు విచ్చేసిన నాబార్డ్ అధికారులను, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబుని, గ్రామస్తులు, మండల ప్రజలు ఘనంగా సన్మానించారు. అనంతరం నాబార్డ్ అధికారుల బృందం సభ్యులు ఆర్.ఐ.డి.ఎఫ్ కన్సల్టెంట్ పి.ఆర్ తొట్టా, నాబార్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రవి జుజ్జురు, పలువురు అధికారులకు మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పూర్తిగా వివరించారు. అనంతరం ప్రతిపాదిత రోడ్డును పరిశీలన చేసేందుకు రంగాపురం - అర్ధవీడు మధ్య అటవీ ప్రాంతంలో పర్యటించారు. రోడ్డు మలుపులు, వంపులు మరియు లోతట్టు తదితర ప్రదేశాలను పరిశీలించి తదనుగుణంగా రోడ్డు నిర్మాణానికి చేపట్టాల్సిన చర్యలపై ఇంజినీరింగ్ అధికారులకు వారు సూచనలు చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్.ఐ.డి.ఎఫ్ - నాబార్డ్ అధికారులు ప్రతిపాదిత రోడ్డు పరిశీలన చేయడం శుభపరిణామమని ఎమ్మెల్యే అన్నా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పలు శాఖల అధికారులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy




# మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి
# జన్మదిన వేడుకల దృశ్యాలు ...

















Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)